# World TB Day  Celebration, 24 March 2021

పాల్గొన్నారు.

**బీబీనగర్ :** క్షయ వ్యాధిని అంతం చేయడాని ప్రజలకు మరింతగా అవగాహన




పెంచాలని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటీయా అన్నారు.బుధవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం ఎయిమ్స్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన

మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరేడుచర్ల మండల వైద్యాధికారి ఏ నాగయ్య ఆధ్వర్యంలో అలాగే మండల పరిధిలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. డి హరికిషన్ ఆధ్వర్యంలో, వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు కోల్పోవటం, కళ్లెలో రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా మందులతో పాటు చికిత్స పూర్తి అయ్యేంత వరకు ప్రతి నెల ఐదు వందల రూపాయలు పోషకాహారం నిమిత్తం వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని సీవాది నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరిస్తే క్షయ రోగాన్ని 2025 వరకు మన దేశం నుండి పారద్రోలగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శ్యామ్ సుందర్‌రెడ్డి, జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ జీఎం నరసయ్య, వైద్య సిబ్బంది వరమ్మ, ఎం వి రమణ, సూపర్‌వైజర్ హరికృష్ణసాగర్, నాగేశ్వరరావు, నగేష్, ఇతర వైద్యసిబ్బంది ఏఎన్ఎంలు రేణుక, నాగేంద్రమ్మ, ఆశావర్కర్లు మంజుల, రజిత, పావని, రాజ్యం, గురువమ్మ, విజయనిర్మల, గ్రామ పెద్దలు సుంకర శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
Thu, 25 March 2021
epaper.suryaa.com/c/59319355

News source : Surya
Dated : 25-03 2021




# టిబి నియంత్రణకు కృషి చేయాలి

ప్రతి సంవత్సరం అనేక మంది క్షయ(టి.బి) వ్యాధి భారిన పడుతున్నారని, క్షయ వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా పేర్కొన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో బుధవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా 28 వేల మంది టిబి భారిన పడుతున్నారని, సుమారు 4 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు చెబుతున్నాయని ఆయన వివరించారు.